

మంచిర్యాలలో ర్యాలీ తీస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

- ఎంఆర్‌పీఎస్ డిమాండ్
- మంచిర్యాలలో భారీ ర్యాలీ
- జిల్లా కలెక్టర్‌కు వినతి

9లో

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
మంచిర్యాల
శుక్రవారం 11-8-2017



నీలివిప్లవంపై..
నీలినీడలు

నీలివిప్లవానికి 'వరుణ' గండం పట్టుకున్నది. వర్షాలు లేక, చెరువులు నిండక చేపపిల్లలు వదిలే కార్యక్రమం నిలిచిపోయింది. ఈ ఏడాది మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 161 చెరువుల్లో కోటీ 25 లక్షల చేపపిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకోగా, నేటికీ ఒక్క చెరువులో ఒక్క చేపపిల్లను కూడా వదలలేని దుస్థితి నెలకొన్నది. అదును దాటిపోతుండడంతో మత్స్యకారుల్లో తీవ్ర నిరాశ అలుముకుంటున్నది.

9లో

- నెన్నెల

- సిద్ధంగా చేపపిల్లలు
- వర్షాలు లేక నిండని చెరువులు
- నిరాశలో మత్స్యకారులు

▲నీళ్లు లేక వెలవెలబోతున్న నెన్నెల పెద్దచెరువు

'సమైక్య'ంగా.. సగర్వంగా!

- మందమర్రిలో స్వయం సహాయక సంఘాల విజయగాథ
- మహిళాభివృద్ధికి కృషి చేస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
- వరుస విజయాలతో అవార్డుల పంట

2లో



నిధుల్లేక.. కదల్లేక!

- మందమర్రిలో మూతపడ్డ లెదర్‌పార్క్
- ప్రభుత్వాల శీతకన్ను
- శిథిలమవుతున్న షెడ్డు
- అర్ధంతరంగా నిలిచిన పనులు
- ఆందోళనలో నిరుద్యోగులు

'అదిగదిగో తోళ్ల పరిశ్రమ' అంటూ ఊరించారు. అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఓ షెడ్డు నిర్మించి హడావిడిగా ప్రారంభోత్సవమూ చేసేశారు. కానీ నిధులు విడుదల చేయడం మాత్రం మరచిపోయారు. ఫలితంగా మందమర్రి కేంద్రంగా తలపెట్టిన లెదర్ పార్క్ ఇలా ప్రారంభానికి నోచుకొని అలా మూతపడింది. వేలాది మందికి ఉపాధి సంగతి వదిలేస్తే, ప్రత్యేకంగా శిక్షణ పొందిన 500 మంది నిరుద్యోగులకూ దిక్కులేకుండా పోయింది.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

9లో


తోళ్ల పరిశ్రమ స్థలంలో శిథిలమవుతున్న షెడ్డు

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

మంచిర్యాల డిపోను

లాభాల బాటలో నడిపిస్తాం

● రజనిక్రిష్ణ, మంచిర్యాల ఆర్టీసీ మేనేజర్



మందమర్రి : నూతనంగా ఏర్పాటైన మంచిర్యాల జిల్లాలోని ఆర్టీసీ డిపోను లాభాల బాటలో నడిపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆర్టీసీ డిపో మేనేజర్ రజనిక్రిష్ణ అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : మంచిర్యాల జిల్లా పరిధిలో ఎన్ని ఆర్టీసీ బస్టాండ్‌లు ఉన్నాయి. బస్సులు ఏయే ప్రాంతాలకు వెళ్తుంటాయి?

అధికారి: జిల్లాలో 5 ఆర్టీసీ బస్టాండ్‌లు ఉన్నాయి. వాటిలో బెల్లంపల్లి, మందమర్రి, జన్నారం, లక్షెట్టిపేట, మంచిర్యాల, చెన్నూర్ ఉన్నాయి. ఈ బస్టాండ్‌ల నుంచి ఆయా ప్రాంతాలకు బస్సులు ప్రయాణికులను చేరవేస్తుంటాయి. మా డిపోలో 146 బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం పని చేస్తున్నాయి. దాదాపు అన్ని బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి.

ప్ర : ఆర్టీసీ సిబ్బంది ఎంత మంది ఉన్నారు? బస్టాండ్‌లలో సౌకర్యాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు ఏంటీ?

అధికారి : ఆర్టీసీ డిపోలో 646 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో డ్రైవర్లు 241 కాగా, కండక్టర్లు 280 మంది ఉన్నారు. నిబంధనలను తప్పక పాటిస్తూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేస్తున్నారు. అన్ని బస్టాండ్‌లలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బస్టాండ్‌లలో క్యాంటీన్‌లు కూడా ఏర్పాటు చేశాం. ఆర్టీసీ డిపోల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు యత్నిస్తున్నాం.

ప్ర : మంచిర్యాల డిపో లాభాల్లో ఉందా, నష్టాల్లో కొనసాగుతోందా?

అధికారి: నేను బాధ్యతలు చేపట్టిన అనంతరం డ్రైవర్లకు, కండక్టర్లకు సమావేశాలు నిర్వహించడంతో పాటు తగు సూచనలు చేస్తున్నా. డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది సహకారంతో ప్రస్తుతం డిపో లాభాల బాటలోనే నడుస్తోంది. ప్రస్తుతం 51 అద్దె బస్సులు ఉన్నాయి.. వీటికి నెలకు రూ. 46లక్షలు చెల్లిస్తున్నాం. మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

ప్ర : మంచిర్యాల బస్టాండ్‌ను ఎత్తివేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ఇది వాస్తవమేనా?

అధికారి : జిల్లా కేంద్రంలోని పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ ఉంది. దీనికి అనుసంధానంగా పక్కనే డిపో కూడా ఉంది. డిపోను మాత్రం ఎత్తివేయాలని యోచనలో ఉన్నాం. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నడుచుకుంటాం.

'సమైక్య'ంగా..సగర్వంగా..

- మందమర్రిలో స్వయం సహాయక సంఘాల విజయగాథ
- మహిళాభివృద్ధికి కృషి చేస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
- వరుస విజయాలతో అవార్డుల పంట

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో స్వయం సహాయక సంఘాలు విజయపథాన సాగుతున్నాయి. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు, స్వయం సమృద్ధి సాధిస్తున్నారు. బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించడంలోనూ, సేవాకార్యక్రమాల్లోనూ, ప్రభుత్వ పథకాల ప్రచారంలోనూ ముందంజలో నిలిచి, అవార్డుల పంట పండిస్తున్నారు. - మందమర్రి



మొక్కలు నాటుతున్న మహిళా సభ్యులు (ఫైల్)



కాలనీలో సమావేశాలు నిర్వహిస్తున్న సభ్యులు (ఫైల్)

మందమర్రి పట్టణంలో 906 స్వయం సహాయక సంఘాలున్నాయి. టౌన్ మిషన్ కోఆర్డినేటర్(పీఆర్పీ), ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీఓలు), 38 మంది రీసోర్స్‌పర్సన్లు(ఆర్‌పీలు) ఈ గ్రూపులకు దిశానిర్దేశం చేస్తున్నారు. 32 వీధి వ్యాపారుల సంఘాలు, 41 వికలాంగుల సంఘాలను కూడా ఏర్పాటుచేశారు. వీటితో కలిపి 320 సంఘాలు అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. ప్రతి గ్రూపులో పది నుంచి 15 మంది సభ్యులను చేర్పించి, వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా బ్యాంకురుణాలు ఇప్పించడం ద్వారా సభ్యుల స్వయం ఉపాధికి బాటలు వేస్తున్నారు. గతేడాది శ్రీనిధి పథకం కింద రూ. 9 కోట్ల 99 లక్షల రుణాలను ఆయా గ్రూపులకు ఇప్పించారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రూ.6 కోట్ల 30 లక్షల రుణాలు ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 36 గ్రూపులకు 2 కోట్లకు పైగా అందజేశారు. ప్రత్యేకంగా శ్రీనిధి పథకం కింద మరో కోటీ 50 లక్షల రుణాలను సభ్యులకు ఇప్పించారు. ప్రతి నెలా సమైక్య సంఘాల సమావేశాలు జరిగేలా, పురోగతి గురించి చర్చించేలా చర్యలు తీసుకుంటున్నారు. తీసుకున్న రుణాలకు సంబంధించిన వాయిదాలను క్రమపద్ధతిలో చెల్లించేలా చూస్తున్నారు.

● ఎన్నెన్నో వ్యాపారాలు...

రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు టైలరింగ్, బ్యూటీషియన్, బట్టల దుకాణాలు, కిరణాషాపులు, కంగన్‌హాల్స్, బుక్‌స్టాల్స్ తదితర వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మందమర్రిలో రుణాలను సద్వినియోగం చేసుంటున్న సభ్యులే ఎక్కువగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా శ్రీనిధి పథకం కింద ఆయా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంలో మందమర్రి మహిళలు రికార్డు సృష్టించారు. గత రెండేళ్లలో రెండుసార్లు 'ఉత్తమ మహిళా పట్టణ సమాఖ్య' అవార్డును జిల్లా అధికారుల చేతులమీదుగా అందుకున్నారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు అండగా ఉంటూనే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తున్నారు.

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన హరితహారం, స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. పట్టణంలో పెద్దసంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. రహదారి మధ్యలో ఉన్న డివైడర్లపై స్వచ్ఛందంగా మొక్కలు నాటారు. మున్సిపాలిటీలో ఇంటింటా తిరుగుతూ మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమాయోజనా సురక్ష పథకం కింద 5790 మందిని నమోదు చేయించారు. మహిళా ఆరోగ్య సమితి ద్వారా మహిళల ఆరోగ్యవిషయాలను నమోదు చేయించడం, అదేవిధంగా దివ్యాంగుల కోసం సదరమ్ క్యాంపులను ఏర్పాటు చేయించడంలో వీరి కృషి మరవలేనిది. ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్‌ల నుంచి రుణాలను ఏ విధంగా పొందాలో, వాటికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఆయా వర్గాలకు వివరిస్తున్నారు. తమ పిల్లల ఉన్నత విద్య కోసంరుణాలను సద్వినియోగం చేసుకుంటూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారు. ఎవరైనా గ్రూపు సభ్యులు అనారోగ్యం బారినపడితే చికిత్సకోసం తలో చెయ్యి వేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. ఫలితంగా ఇక్కడి పీఆర్పీ, ఉమ్మడి జిల్లాలో నాలుగుసార్లు, కొత్త జిల్లాలో ఒకసారి అవార్డు అందుకున్నారు.

ఎప్పటికప్పుడు చైతన్యపరుస్తున్నాం : పీఆర్‌పీ శ్రీధర్



స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరుస్తున్నాం. ప్రతి నెలా కార్యాలయంలో సమావేశాలు, సమీక్షల ద్వారా వారి ఆర్థిక ప్రగతిని తెలుసుకుంటున్నాం. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంపై అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకుల నుంచి శ్రీనిధి పథకం కింద వ్యక్తిగత రుణాలు, స్వయం ఉపాధి రుణాలు ఇప్పించేందుకు బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్నాం.

పొదుపుపై అవగాహన కల్పిస్తున్నాం :దేవేంద్ర, ఆర్‌పీ



పట్టణ మహిళా సమాఖ్య సభ్యులకు రుణాల సద్వినియోగం, పొదుపుపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. కాలనీల్లో సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారి పనితీరుపై చర్చిస్తున్నాం. సభ్యుల పని తీరు బాగున్నందునే గ్రూపుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వం ఇస్తున్న బ్యాంకు రుణాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధిస్తున్నది.

దివ్యత్వానికి ప్రతీక దీపం..

ఆధ్యాత్మికం

దండేపల్లి: ప్రకాశ, తేజోస్వరూపులైన దేవతలు దీప ప్రజ్వలన ద్వారా సంతోషిస్తారని ప్రతీతి. దీపకాంతులు దివ్యత్వానికి ప్రతీక కనుక ఆదివ్యత్వాన్ని పొందడానికి దీపం వెలిగించడం హిందూ సంప్రదాయంగా వస్తోంది. భగవంతుడు జ్యోతి స్వరూపుడు. అందులో దీపం లక్ష్మీ స్వరూపం. ప్రతి ఇంట్లో పూజా మందిరంలో, తులసికోట వద్ద ఉదయం, సంధ్యా సమయంలో దీపాలు వెలిగించాలి. ఉదయమైతే దీపం వెలిగించాక పసుపు, కుంకుమ, గంధం, వీలైతే ఓ పువ్వు సమర్పించాలి. ఆదే విశేష పూజలైతే నైవేద్యం కూడా సమర్పించాలి. దీపారాధన చేసి పూజ ప్రారంభించాలి. దీపం ఎక్కడైతే వెలుగుతూ ఉంటుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి ఆలయంలో అఖండ దీపం అనే దివ్య జ్యోతి నిరంతరం వెలుగుతూ ఉంటుంది. ఆలయాల్లో వ్రతాల్లో పెద్ద చెమ్మల్లో దీపాలను వెలిగిస్తారు. కాగా ఇళ్లలో ఒకే మాణిక్యంలో దీపాలను వెలిగించొచ్చు. దీపంలో రెండువత్తుల చొప్పున వేయాలి. ప్రజ్వలనకు ఆవు నెయ్యి, ఇతర ధాన్యాల నుంచి తీసిన నూనెలతో గానీ దీపారాధన చేయవచ్చు.

దీపం వెలిగింపుతో సర్వ శుభాలు...

- శివశ్రీ మల్కా ప్రత్యేగ్రాత(రవి) పురోహితులు ద్వారక



నిత్యం దీపారాధనతో సకల శుభ ఫలితాలు కలుగుతాయి. దీపాన్ని ఉత్తరం లేదా తూర్పు దిశగా ఉంచి వెలిగించాలి. వత్తి కూడా తూర్పు లేదా ఉత్తరం వైపుకు చూడాలి. ఆవు నెయ్యి నుంచి ఆముదం వరకు ఏదైన వినియోగించవచ్చు. ఆశౌచం, సూతకం, ఏర్పడ్డప్పుడూ ఆయా పరిమితి దినాల వరకే దీపం వెలిగించోద్దు. ఆ తర్వాత దీపం వెలిగించవచ్చు. దేవుడికి ప్రతి రోజు దీపం వెలిగించాల్సిందే. ఉపవాసం ఉంచకుండా నైవేద్యంపెట్టాల్సిందే.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సర్వీస్ రూల్స్ అమలు చేసి బదిలీలు చేపట్టాలి

-పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి గోలి మనోహర్



మందమర్రి : ఉపాధ్యాయులకు సంబంధించి ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనిని అమలు చేసి బదిలీల ప్రక్రియను చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న డిఎస్సీని వెంటనే నిర్వహించాలి. సర్వీస్ రూల్స్‌కు సంబంధించి హైకోర్టు స్టేను వెంటనే ఎత్తి వేయించాలి. విద్యాభివృద్ధికి సంబంధించి పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీరని నష్టం చేకూర్చే సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ ఓపీఎస్ పాత విధానాన్ని కొనసాగించాలి. విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయ పదోన్నతులు వెంటనే కల్పించాలి. జూనియర్ లెక్చరర్‌లకు సంబంధించి 223 జీవోను రద్దు చేసి 1992 లో అమలు చేసిన 302 జీవోఓను అమలు పరిచి జూనియర్ లెక్చరర్‌లుగా పదోన్నతులు, డైట్ లెక్చరర్‌లకు పదోన్నతులు కల్పించాలి.

నిరుపేదలపై అటవీశాఖ దాడులు నిలిపి వేయాలి

● సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

నెన్నెల: ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో సాగు చేసుకుంటున్న నిరుపేదలపై రిజర్వు ఫారెస్టు పేరిట అటవీశాఖ అధికారులు చేస్తున్న దాడులు నిలిపి వేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నెన్నెల మండల కేంద్రంలోని రెవెన్యూ-అటవీశాఖల మధ్య వివాదాస్పదంగా ఉన్న సర్వే నంబరు 671, 672 భూములను బాధిత రైతులతో కలిసి నాయకులు గురువారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాంటి నిరుపేదల భూమలును హరితహారం పేరిట లాక్కొంటున్నారని ఆరోపించారు. నెన్నెల మండలంలోని కొత్తూరు, పొట్యాల, కొంపెల్లి, చిత్తాపూర్, ఖర్జీ, జంగాల్‌పేట, దమ్మిరెడ్డిపేట, కొత్తగూడెం, మైలారం, నందులపల్లి, గుండ్లసోమారం, కుశ్నపల్లి, ఆవడం గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి ఇస్తామని, గిరుజనులకు 1/70 చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలిస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. జాయింట్ సర్వే చేసి భూమలు ఎవరివో తేల్చక పోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎ. లాల్‌కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పితో వ్యక్తి ఆత్మహత్య

నెన్నెల: మండల కేంద్రానికి చెందిన కీసరి మల్లేష్(50) అనే వ్యక్తి బుధవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై బి. చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంత కాలంగా మల్లేశ్ కడుపు నొప్పితో బాధపడుతున్నాడని, అతను చికిత్స చేసుకున్నప్పటికి నొప్పి తగ్గక పోవడంతో ఇంటి ముందర పందిరికి అర్ధరాత్రి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

నిషేధిత గుట్కాల పట్టివేత

తాండూర్ : కిష్టంపేట గ్రామంలో గుట్కాలు అ మ్ముతున్న వ్యక్తిని ఎస్సై రవి అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రవి తెలిపిన వి వరాల ప్రకారం తాండూర్ మండలం కిష్టంపేట గ్రామంలోని ఓ కిరాణ దుకాణంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు అ మ్ముతున్నారనే సమాచారం మేరకు దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. దీంతో అ క్కడ నిషేధిత పొగాకు ఉత్పత్తులు లభించాయి. గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వాటిని విక్రయిస్తున్న శి వను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.

నేడు ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

మంచిర్యాల టౌన్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ తెలిపారు. గురువారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణనతోనే మాదిగ విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందన్నారు. వర్గీకరణ అమలులో లేకపోవడంవల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. దశాబ్దంన్నర కాలంగా వర్గీకరణ కోసం మందకృష్ణ నాయకత్వంలో ఎంఎస్ఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయలు చేస్తూ మాదిగ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన బీజేపీ తన మాట నిలుపుకోవాలన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే సీఎం కేసీఆర్ శాసనసభలో తీర్మనం చేసినా దాని అమలుకు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బంద్‌కు విద్యార్థులు, విద్యాసంస్థల యజమానులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ నాయకులు జంగపెల్లి వెంకటేష్, రాజబాపు, ప్రేంకుమార్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

'అమరుల స్ఫూర్తి యాత్రను జయప్రదం చేయాలి'



స్ఫూర్తి యాత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న టీజేఏసీ నాయకులు

మంచిర్యాల టౌన్: శుక్ర, శనివారాల్లో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరుగనున్న అమరుల స్ఫూర్తి యాత్రను జయప్రదం చేయాలని టీజేఏసీ జిల్లా చైర్మన్ బాబన్న, కన్వీనర్ పోడేటి సంజీవ్‌లు కోరారు. గురువారం మంచిర్యాలలో యాత్రకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటింటికో ఉద్యోగ హామీ మరిచిందని, అవినీతి పెరిగిందని, ఇసుక మాఫియా, మియాపూర్ భూముల స్కాం, డ్రగ్స్ కేసులు, నయీం తదితర కేసులను నీరుగార్చే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రైతు ఆత్మహత్యలులేని సమగ్ర వ్యవసాయ విధానం రావాలని డిమాండ్ చేస్తూ నాలుగో దశ అమరుల స్ఫూర్తియాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

కార్యక్రమంలో టీజేఏసీ కో చైర్మన్ మహ్మద్ ఫయాజ్, కో కన్వీనర్ కొమ్ము అశోక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల కేసులో ఒకరికి జైలు శిక్ష

మందమర్రి: మందమర్రి పట్టణానికి చెందిన కావేటి పద్మ అనే యువతిని ఓ కాలువ విషయంలో కోంద్ర శ్రీధర్ అనే వ్యక్తి వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడిందని ఈ కేసు నిర్ధారణ కావడంతో శ్రీధర్‌కు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష పడిందని ఎస్ఐ ప్రదీప్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా సబ్‌కోర్టు జడ్జీ నిజామోద్దీన్ తీర్పునిచ్చారని తెలిపారు. 2010లో జరిగినటువంటి ఈ సంఘటనకు సంబంధించి అప్పటి ఎస్ఐ వెంకన్న కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసుకు సంబందించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్‌కుమార్ వాదనలు వినిపించారన్నారు.

ఓడీఎఫ్ పట్టణంగా మంచిర్యాల

మంచిర్యాల టౌన్: మంచిర్యాలను ప్రాథమిక బహిరంగ మల విసర్జన రహిత(ఓడీఎఫ్) పట్టణంగా ప్రకటిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ చింత శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ఆక్షేపణలు, అభ్యంతరాలు, సూచనలు తెలుపదలిస్తే ఈ నెల 25 లోపు రాతపూర్వకంగా కమిషనర్‌కు తెలియజేయాలని కోరారు. అందిన సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి శాశ్వత బహిరంగ మల విసర్జనరహిత పట్టణంగా ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

బ్యాంకులకు వరుస సెలవులు

● ఖాతాదారుల ముందస్తు జాగ్రత్తలు

కోటపల్లి : బ్యాంకులకు శనివారం నుంచి వరుస సెలవులు రానున్నాయి. దీంతో ముందస్తు ఖాతాదారులు బ్యాంకుల వైపు పరుగులు పెడుతున్నారు. ఈ నెల12న రెండవ శనివారం 13న ఆదివారం, 14న శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జాతీయ సెలవు దినం కాగా, 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం బ్యాంకులను మూసివేస్తారు. దీంతో ఈ నెల 12 నుంచి 15 వరకు వరుసగా 4 రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఆ తరువాత ఈ నెల 25న వినాయక చవితి పబ్లిక్ హాలీడే, 26న 4వ శనివారం బ్యాంకులు పని చేయవు. 27న ఆదివారం సాధారణ సెలవు దినం ఇలా మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి.

అయితే వరుస సెలవులతో ఏటీఎంలలో నగదు పెట్టే అవకాశాలు లేకపోవడంతో వినియోగదారులకు నగదు కష్టాలు తప్పక పోవచ్చు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మంచిర్యాల టౌన్: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల తహసీల్దార్ సదానందంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ పథకం అమలైన తర్వాత ఉద్యోగంలో చేరిన వారు, ఉపాధ్యాయులు కొందరు ఇటీవల కాలంలో పదవీ విరమణ పొందగా, మరి కొందరు చనిపోయారని అన్నారు. అయితే వారికి పెన్షనరీ బెనిఫిట్స్ కింద స్వల్ప మొత్తంలో అందగా, పెన్షన్ నెలకు రెండు వేల రూపాయలలోపు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. పాత పెన్షన్ వర్తింపజేస్తే కనీసం రూ. 10వేలకు తగ్గకుండా పెన్షన్ వచ్చేదని, సీపీఎస్ విధానంవల్ల పెన్షన్ చెల్లింపునకు గ్యారంటీ లేకుండా పోయిందన్నారు. పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు అని 1982లో సుప్రీం కోర్టు తీర్పునిచ్చినందున రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల రామన్న, సీపీఎస్ టీఈఏటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు కె శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం నాయకుడు ఎస్ బాపు, టీఎన్‌జీవోస్ నాయకుడు ఎన్ మాధవ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

రేపు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీ స్క్రీనింగ్ క్యాంపు

మంచిర్యాల టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం ఉచిత ప్లాస్టిక్ సర్జరీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆకార్ ఆశ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పేదలకు ఉచిత శస్త్ర చికిత్స, గ్రహణ మొర్రికి ప్లాస్టిక్ సర్జరీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పొన్కల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

జన్నారం: జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో గల మ్యాదరి వాడలో గురువారం సర్పంచ్ అనసూయ మల్లేష్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. శ్రీనివాస్ గౌడ్ ఇంటి నుంచి గంగామణి, గృహం వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీదిలో బురద లేకుండా శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే నాలా వ్యవస్థను పటిష్ట పరిచామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంఈడబ్ల్యూయూ ఉపాధ్యక్షుడిగా రమేష్



శ్రీరాంపూర్: సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(ఎస్ఎంఈడబ్ల్యూయూ)శ్రీరాంపూర్ ఉపాధ్యక్షునిగా పేరం రమేష్(ఆర్కె-8గని ఎలక్ట్రిషియన్)ను ఎన్నుకున్నారు. గురువారం శ్రీరాంపూర్‌లో జరిగిన యూనియన్ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో పేరం రమేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్అహ్మద్ కమిటి వివరాలను ప్రకటించారు.

యూనియన్ ఏరియా కార్యదర్శి మాదాసు తిరుపతిగౌడ్(టెండాల్-ఆర్కెన్యూటెక్), సంయుక్త కార్యదర్శులుగా ఊట్ల సత్యనారాయణ(ఎస్సార్పీ-3 మైనింగ్ సర్దార్), వినయ్‌కుమార్(ఆర్కెన్యూటెక్-ఎలక్ట్రిషియన్), కరీముల్లా(ఆర్కెన్యూటెక్-ఫిట్టర్), రాజమణి(స్టాఫ్‌నర్సు), కోశాధికారిగా కొమ్ము వెంకన్న(ఆర్కె-8 ఫిట్టర్), గ్రూప్ గనుల కార్యదర్శులుగా ఎం.రాజేంద్రప్రసాద్, పొగాకు రమేష్, మేకల స్వామి, తిప్పారపు సారయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముస్కె మల్లేష్‌తో పాటు కమిటి సభ్యులుగా 110 మందిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

తాగు నీరందించాలని మున్సిపల్ మేనేజర్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణ ప్రజలకు ప్రతి రోజు నిర్దిష్ట సమయంలో తాగునీరందించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మునిసిపల్ మేనేజర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూసాల వెంకన్న మాట్లాడుతూ పట్టణంలోని దశాబ్దాల కాలం నాటి పైపులైన్లు తుప్పు పట్టి, పగుళ్లు తేలడంతో లీకేజీలు జరిగి ప్రజలకు తాగు నీరు అందడం లేదన్నారు.

జనాభాకు సరిపడ వెంటనే వాటర్ ట్యాంకులు నిర్మించి, పైప్ లైన్లు వేయాలని కోరారు. అలాగే పట్టణంలో డంపింగ్ యార్డు లేకపోవడంతో సేకరించిన చెత్తను రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో, చెరువు గట్లపై వేయడంవల్ల దుర్గంధం వెదజల్లి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, అధికారులు వెంటనే అనువైన స్థలం సేకరించి డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వైద్య శ్రీధర్, బియ్యాల సతీష్‌రావు, ముదాం మల్లేష్, మల్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంగ శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకటకృష్ణ, మహేస్ ఫారిక్, కోశాధికారి కొలిపాక విజ్ఞేశ్వర్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు బొజ్జ శేకర్, యువ మోర్చ ప్రధాన కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

మంచిర్యాల రక్తనిధి కేంద్రంలో నిల్వలు

రక్తం గ్రూపు	యూనిట్లు	రక్తం గ్రూపు	యూనిట్లు
ఏ పాజిటివ్	46	స్ర్కీన్డ్ బ్లడ్	118
ఏ నెగెటివ్	03	ఓ పాజిటివ్	30
బీ పాజిటివ్	33	ఓ నెగెటివ్	05
బీ నెగెటివ్	00	ఎఫ్ఎఫ్‌పీ	00
ఏబీ పాజిటివ్	06	సీఆర్‌వైఓ	00
ఏబీ నెగెటివ్	00	ఆర్‌డీపీ	00

రక్తం అవసరం ఉన్నవారు 08736-259259, 9492557337లలో సంప్రదించవచ్చు

- మంచిర్యాలక్రైం

'నులి పురుగుల నివారణకు చర్యలు'

దండేపల్లి: నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని దండేపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు గోళ్ల మంజుల, మండల విద్యాధికారి బొలిశెట్టి రాజయ్య సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం దండేపల్లి మండలంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు వేశారు. ఈసందర్భంగా దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలో నులి పురుగుల నివారణ మాత్రలు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగుల ఉన్న పిల్లలు రక్తహీనత, పోషహకార లోపం, ఆకలి లేకపోవడం బలహీనత, కడుపునొప్పి, వాంతులు తదితరు వ్యాధులతో బాధ పడే వారు తప్పని సరిగా నులి పురుగు నివారణ మాత్రలు మింగించాలన్నారు. ఈ మాత్రల ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. 1 నుంచి 19ఏళ్లు లోపు ప్రతి ఒక్కరు ఈ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో దండేపల్లి, తాళ్లపేట పీహెచ్‌సీ వైద్యులు కిరణ్మయి, రవికిరణ్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పండరీనాథ్, హెల్త్ సూపర్‌వైజర్ జ్ఞానేశ్వర్లు ఉన్నారు.



దండేపల్లి, నస్పూర్‌లో నులి పురుగు మాత్రలు వేస్తున్న ప్రజాప్రతినిధులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-6గాంధీనగర్‌లో ఉన్న శారద శిశుమందిర్(ఎస్ఎస్ఎం)ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ వై.రాంరెడ్డి విద్యార్థులకు అల్బెండాజోల్ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నట్టల నివారణ మందులను వేయడం జరిగిందని, నట్టల నివారణ మందు వేయడం విద్యార్థులు చురుకుగా ఉంటూ చదువుల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.సౌమ్యరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే అరుణక్కనగర్‌లోని సిద్దార్థ పాఠశాలలో సర్పంచ్ రాజేంద్రపాణి విద్యార్థులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు తిరుపతి, ఏఎన్ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు లావణ్య, సరిత, లలితలు పాల్గొన్నారు.

లక్సెట్టి పేట: లక్సెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఎన్ఎం శాంతికుమారి ఆద్వర్యంలో నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాత్రల వలన తట్టు, రూబెల్లో వ్యాదులను నిర్మూలించవచ్చన్నారు. వర్షకాలంలో వచ్చే వ్యాదులను ఎలా నివారించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆశాకార్యకర్తలు హైమావతి, జయ, పద్మలు వున్నారు.

నస్పూర్: నస్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు గురువారం నులి పురుగుల నివారణ కొరకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు ఆశలత-వెంకటేశ్వరావు ఎంపిటీసీ సభ్యురాలు శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, పద్మజా, పంచాయితీ ఇఓ శ్రీపతిబాపురావు, వార్డు సభ్యుడు చందు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన టీఆర్ఎస్ శ్రేణులు



లక్సెట్టిపేట నుంచి బయల్దేరుతున్న టీఆర్ఎస్ నాయకులు

దండేపల్లి: నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపహాడ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద సీఎం కేసీఆర్ నిర్వహించే బహిరంగసభకు దండేపల్లి మండలం నుంచి మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు గురువారం ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీన పథకం, కాళేశ్వర్లు ప్రాజెక్టు నుండి వరద కాలువ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటి విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదిగా శంఖస్థాపన కానున్న నేపథ్యంలో అక్కడే నిర్వహించే బారీ బహిరంగ సభకు దండేపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో రైతులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లినట్లు పార్టీ ప్రజాప్రతినిధులు తెలిపారు. తరలివెళ్లిన వారు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉన్నారు.

లక్సెట్టి పేట: లక్సెట్టిపేట మండలం నుండి పోచంపాడ్ భారి భహిరంగ సభకు సుమారు 500మంది వరకు తరలి వెళ్లినట్లు ఆ పార్టి నాయకులు తెలిపారు. గురువారం ఉదయం పలు వాహనాల ద్వారా వీరంతా టీఆర్ఎస్ పార్టి ఆద్వర్యంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసే పోచంపాడ్ పునరుజ్జీవనసభ కార్యక్రమానికి తరలివెళ్లారు. వీరిలో డీసీఎంఎస్ అధ్యక్షులు కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కట్ల చంద్రయ్య, జడ్‌పీటీసీ చుంచు చిన్నయ్య, ఎంపీపీవైస్ పాదం శ్రీనివాస్ ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

మంచిర్యాల టౌన్: మంచిర్యాల నియోజక వర్గంలోని వివిధ ఆరోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుత్రుల్లో చికిత్స పొందిన 17 మందికి గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. రూ.4 లక్షల 61 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో మునిసిపల్ చైర్మన్ వసుంధర పంపిణీ చేశారు.

గౌడ సంఘం యూత్ కార్యవర్గం ఎన్నిక

జన్నారం: మండల గౌడ సంఘం యూత్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. యూత్అధ్యక్షునిగా మల్లేష్, ఉపాధ్యక్షునిగా రవిగౌడ్, ప్రధాన కార్యధర్శిగా శ్రీనివాస్, ప్రచార కార్యధర్శిగా మొగిళి, కోశాధికారిగా రాజేష్‌గౌడ్ తో పాటు మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు గౌడ సంఘం మండల అధ్యక్షుడు నర్సగౌడ్ తెలిపారు.

బ్లీచింగ్ పౌడర్ పంపిణీ

శ్రీరాంపూర్:శ్రీరాంపూర్‌లోని 1,2వార్డుల్లో గురువారం సర్పంచ్ రాజేంద్రపాణి ఆధ్వర్యంలో ఇంటింటా బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అగ్గు భాగ్యమల్లేష్, జనార్దన్, రంగు రమేష్, యూత్ సభ్యులు మహేందర్, సాయి, శేఖర్, నరేష్, తిరుపతి, కారోబార్ నారాయణ పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి విరాళం

లక్సెట్టి పేట: లక్సెట్టిపేట పట్టణంలోని హన్‌మాన్ మందిరం వద్ద నిర్మిస్తున్న కళ్యాణమంటపానికి ఊత్కూర్ గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీరాంమూర్తి దంపతులు 10లక్షల విరాళం ప్రకటించారు. గతంలో శ్రీరాంమూర్తి పలు సవేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

'నేతకాని పొలాల పండుగ జాతరకు తరలిరండి'



జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతకాని హక్కుల సమితి నేతలు

శ్రీరాంపూర్: నేతకాని పొలాల పండుగ జాతరకు నేతకాని కులబాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గంగేష్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలం సురేందర్‌లు పేర్కొన్నారు. గురువారం వారు శ్రీరాంపూర్‌లో నేతకాని పొలాల పండుగ జాతర పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈ నెల 20న ఆదివారం ఉట్నూర్‌లోని ఎంపీడీఓ గ్రౌండ్‌లో పొలాల పండుగ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలమాదిగల కన్న ఎక్కువ జనాభా కలిగి రాష్ట్రంలో 20లక్షలకు పైగా నేతకాని కులస్థులు ఉన్నప్పటికి రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. పొలాల అమవాస్య పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ పొలాల పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ నెల 20న ఉట్నూర్‌లో జరిగే పొలాల పండుగ జాతరకు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, నేతకాని రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం అశోక్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బేద ప్రకాశ్, ఉపాధ్యక్షుడు గంధం శంకర్, ప్రోఫెసర్ బీఎం.రవిప్రసాద్, రాష్ట్ర నాయకులు హరిక్రిష్ణ, జాడి రాజేష్ తదితరులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కోరారు. నేతకాని కుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జాడి రాజేష్, జాడి కళ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

మందమర్రి రూరల్: జాతీయ నులి పురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రిలోని మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు అల్‌బెండా జోల్ మాత్రలను వైద్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎంఈఓ జాడి పోశయ్య, అర్బన్ హెల్త్ సెంటర్ వైధ్యుడు బాలాజీ మాట్లాడుతూ పిల్లల్లో నులి పురుగుల వల్ల కడుపు నొప్పి వస్తుందని, బలహీనంగా తయారవుతారని, కడుపులోని నులి పురుగులను అంతం చేయడానికి ఈ మాత్రలు వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తి గత పరిశుభ్రతతో చాలావరకు వ్యాధులను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ హెల్త్ సూపర్ వైజర్ కృష్ణస్వామి, హెల్త్ అధికారి గంగాధర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్, ఏఎన్‌ఎంలు మల్లిక, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నులి పురుగు నివారణ మందు వేస్తున్న ఎంఈవో


విద్యార్థికి మాత్రలు వేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

జైపూర్‌లో...

జైపూర్: మండల పరిధి షెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఉదయం నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు షెట్‌పల్లి గ్రామానికి చెందిన ఏఎన్‌ఎం స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వరూప, మల్లేశ్వరి పాల్గొన్నారు.

కోపటల్లిలో...

కోపటల్లి: నులి పురుగుల నివారణతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి విద్యార్థి మాత్రలు వేసుకోవాలని ఎంపీపీ మోడెం జయలక్ష్మి కోరారు. గురువారం కోటపల్లి ఉన్నత పాఠశాలలో ఆల్బెండజల్ మాత్రలను విద్యార్థులకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇళ్లల్లో కలిగే ఆరోగ్య సమస్యల నివారణకు ఈ మాత్రలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంఈఓ బెజ్జంకి జగన్, సర్పంచ్ కొట్టె సత్తమ్మ, వైద్యులు సాహిత్య, స్పందన, వెంకటేశ్వర్‌తోపాటు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తి యాత్ర పోస్టర్ల విడుదల

భీమారం: అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ టీజేఏసీ నాయకులు పోస్టర్‌ను విడుదల చేశారు. తెలంగాణ జాయింట్ అక్షన్ కమిటీ ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించే ఈ యాత్రలో ప్రధానంగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెంచాలని, రైతు ఆత్మహత్యలు లేని సమగ్ర వ్యవసాయ విధానం అమలు పరుచుటకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కోకన్వీనర్ అశోక్ యాదవ్, ప్రకాష్, ఐలయ్య, విజయరాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ విజయవంతం


ఆదర్శ పాఠశాల వద్ద ఏబీవీపీ నాయకులు

మందమర్రి రూరల్: ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జరిగిన కళాశాలల బంద్ విజయవంతం అయింది. మోడల్ స్కూల్‌లోని కళాశాలలను ఏబీవీపీ నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ దుర్గం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. బుధవారం విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని, కలెక్టరేట్ ముట్టడిస్తే విద్యార్థులపై ఏబీవీపీ నాయకులపై లాఠీ చార్జి చేయడం ధారుణమని పేర్కొన్నారు. ఇక ముందు సమస్యలపై ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్, సమ్మయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ ఎస్సై సంజీవ్ బదిలీ

జైపూర్: జైపూర్ ఎస్సైగా విధులు నిర్వరిస్తున్న సంజీవ్ ఇక్కడి నుంచి బదిలీపై వెళుతున్నారు. పెద్దపల్లి జిల్లా పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వరి స్తున్న రమేశ్ ఇక్కడికి బదిలీపై వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేర కు పోలీస్ పోలీస్ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలియవస్తోంది.


ఎస్సై సంజీవ్

రామకృష్ణాపూర్‌కు బస్సును నడిపించాలని వినతి

రామకృష్ణాపూర్: మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణానికి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో పట్టణ వాసులు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గురువారం బీజేపీ నాయకులు మంచిర్యాల అసిస్టెంట్ డిపో మేనేజర్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. నిత్యం వందలాది మంది ప్రయాణీకులు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలలో ప్రయాణీస్తూ ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు కోల శ్రీనివాస్, వేముల అశోక్‌లు వివరించారు. గతంలో నామామత్రంగా బీజోన్ నుంచి మంచిర్యాలకు బస్సు ఉండేదని అదికాస్త రద్దైందని పేర్కొన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బీజోన్ నుంచి మంచిర్యాలకు క్యాతన్‌పల్లి క్రాస్ మీదుగా బస్సును నడిపించాలన్నారు. సమస్యను ఉన్నత స్థాయి అధిరాలకు వివరించి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

భీమారం: ఈ నెల 9న జైపూర్‌లో నిర్వహించిన 'రోగ నిరోదక శక్తి దాని ప్రాముఖ్యత' అనే అంశంపై మండల స్థాయి లో విద్యార్థులకు పోటీలు నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమారంకు చెందిన విద్యార్థులు అనూష 8వ తరగతి వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిని, వెంకటేష్ 9వ తరగతి, చిత్రలేఖన పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు. విద్యార్థు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య రాధాకృష్ణ అభినందిస్తూ మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

హలో...హలో..

చెన్నూర్ మండల అధికారుల ఫోన్ నంబర్లు..

● తహసీల్దార్	9491053547
● ఎంపీడీఓ	9908734963
● పోలీస్ సీఐ	9440795052
● ఎక్సైజ్ సీఐ	9440902722
● ఎంఈఓ	7382621492
● క్లస్టర్ వైద్యాధికారి	9951019641
● ఎడి(సెరికల్చర్)	9491114394
● ఎడి(అగ్రికల్చర్)	8886614534
● ఐసీడిస్ సీడీపీఓ	9491051699
● ఐకెపి ఎపిఎం	9177202573
● ఈజీఎస్ ఎపిఓ	8096604088
● వ్యవసాయశాఖ అధికారి	8886612881
● పశువైద్యాధికారి (కత్తరశాల);	8790997648

సీఎం సభకు తరలిన టీఆర్‌ఎస్ నాయకులు


నిజామాబాద్ సభకు తరలి వెళ్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

జైపూర్: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా గురువారం ఉదయం నిజామాబాద్ జిల్లాలో శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం పథకం ప్రారంభోత్సవానికి స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు భారీగా తరలివెల్లారు. మండల పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కమిటటీ నాయకులు వార్డు సభ్యులు మండల కన్వీనర్ రిక్కుల మధూకర్ రెడ్డి, నియోజకవర్గం కో ఆర్డినేటర్ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరి వెల్లారు. అదే విధంగా గ్రామ పంచాయతి సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మంతెన లక్ష్మన్, గోనె నర్సయ్యలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఇక్కడి నుండి సీఎం సభకు తరలివెల్లారు.

స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని నెరవేర్చాలి

కోటపల్లి: ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఎంపీపీ మోడెం జయలక్ష్మి కోరారు. గురువారం కోటపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. మరోవైపు మోడల్ స్కూల్, ఉన్నత, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాగం స్వామి, ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంఈఓ జగన్, ఏపీఓ వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తె, మట్టెల పంపిణీ

మంచిర్యాల టౌన్: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం లక్షెట్టి మండలం తిమ్మాపూర్ నివాసి నరెందుల రమేష్ కుమార్తె వివాహానికి పుస్తె, మట్టెలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్త జయప్రకాష్, పట్టణాధ్యక్షుడు బాలమోహన్, ప్రధాన కార్యదర్శి చిలువేరు ప్రవీణ్, యువ విభాగం నాయకులు పాల్గొన్నారు.

పత్తిపంట పరిశీలన

కోటపల్లి: మండలంలోని వెంచపల్లిలో సాగుచేసిన పత్తిపంట క్షేత్రాలను గురువారం వ్యవసాయ అధికారి మహేందర్ సందర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటకు రసం పీల్చే పురుగుల బెడద ఉంటుందని దీని నివారణకు తక్కువ ఖర్చుతో నిర్వహించే కాండంపై బొట్టుపెట్టే విధానం అనుసరించాలని కోరారు. పురుగులు సోకకముందే ఈ విధానం ద్వారా జాగ్రత్తలు పాటించాలంటూ ఈ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శేఖర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

పట్టణ డప్పు కళాకారుల సంఘం కార్యవర్గం ఎన్నిక


కొమురయ్య


రాజనర్సు

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లిలోని బాబు జగ్జీవన్ రాం భవన్‌లో గురువారం జరిగిన డప్పు కళాకారుల సమావేశంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మండెన కొమురయ్య, అధ్యక్షుడిగా రామగిరి రాజనర్సు, ముఖ్య సలహాదారులుగా రాయమల్లు, రాజం, రత్నం ఐలయ్య, సహాయ కార్యదర్శులుగా తోటపల్లి రాయమల్లు, ఉపాధ్యాయులుగా సింహాచలం, సంయుక్త కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా అంబాల లింగయ్యలను ఎన్నుకున్నారు. అంతే కాకుండా కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, రాంచందర్, వేల్పుల వెంకయ్యలను ఎన్నుకున్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

కాసిపేట/భీమిని: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డీపీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంజద్‌పాషా మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ నుంచి నియమితులైన ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల వారు పదవీ విరమణ చేసిన తరువాత వారి జీవితాలు దుర్భరంగా మారుతాయని, పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెన్షన్ పొందడం తమ హక్కని సుప్రీంకోర్టు ఇదివరకే తీర్పు ఇచ్చింది. ఈ విధానాలకు లోబడి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సతీష్, నరేందర్, గోపాల్, వనజ, కిరణ్, దిలీప్, ఫాతిమా, మీనారెడ్డి, నాగేశ్వర్‌రెడి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని కోరుతూ భీమిని తహసీల్దార్‌కు ఉపాధ్యాయులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, టీఎస్‌యూటీఎఫ్ ఆడిట్ కన్వీనర్ ఎ. సంతోష్‌కుమార్, సీపీఎస్‌టీఈఏ, టీటీయూ, టీపీయూఎస్ మండల అధ్యక్షులు దార రమేష్, శివరామకృష్ణ, ఎం తిరుపతి, పెటా నాయకులు ఎ. సాంబమూర్తి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా

బెల్లంపల్లి టౌన్: ఎస్సీల వర్గీకరణ నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో తెలంగాణ మాలమహానాడు బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి, జాతీయ యూత్ అధ్యక్షుడు జి అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చేయడం ద్వారా దళితులు చీలిపోతారని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ ధర్నా వివరాలను ఈ మేరకు గురువారం ఢిల్లీ నుంచి మాల మహానాడు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నస్పూరి నర్సింగ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరిలు ఫోన్‌లో ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో మాల మహానాడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు.



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న మాలమహానాడు నాయకులు

'నులి పురుగుల నివారణకు కృషి చేయాలి'

● నులి పురుగుల నివారణ దినోత్సవం విజయవంతం

● పలు పాఠశాలలో విద్యార్థులకు మాత్రల పంపిణీ

కాసిపేట: పిల్లల్లో నులి పురుగులు ఏర్పడి అనారోగ్యాన భారిన పడి పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. నులి పురుగులను నివారించేందుకు అందరి సహకారంతోనే సాధ్యమ వుతుందని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రాజలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలకు నులి పురుగులు శరీరం నుంచి విసర్జించడానికి ఆల్ బెండా జూల్ మాత్రను వేశారు. 19 వయస్సులోపు పిల్లలందరు ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంధ్య, ఆశా కార్యకర్త సుశీల, స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


కన్నెపల్లి ఉన్నత పాఠశాలలో మాత్రలు వేస్తున్న డాక్టర్

భీమినిలో...

భీమిని: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం భీమిని మండలంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి సెంటర్లు, పాఠశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి 6450 మంది పిల్లలకు గాను 6311 మందికి మందు వేసినట్లు మండల విద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు వాళ్లందరికి నులిపురుగుల నివారణ మందు వేయ వచ్చని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు బోనగిరి నరేష్‌గుప్తా, ఎంపీడీవో శంకర్, బెల్లంపల్లి సీడీపీవో సింధూరాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విష్ణుప్రియ, కన్నెపల్లి హెచ్ఎం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో...

తాండూర్: తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సంజీవ్ అన్నారు. గురువారం తాండూర్ మండలం తంగళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు అందించారు. ఈ సందర్భంగా వైద్యుడు సంజీవ్ మాట్లాడుతూ నులి పురుగుల నివారణకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నులి పురుగులు పిల్లల పేగుల్లో ఉండి వారికి పోషకాలు అందకుండా అడ్డుకుంటాయన్నారు. దీంతో పిల్లల్లో ఎదుగుదల లోపించడం, కడుపునొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు వేయడం వల్ల నులిపురుగులు నశిస్తాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామచంద్రయ్య, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈవో ప్రభాకర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోచంపాడ్‌కు తరలి వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు


పోచంపాడ్‌కు తరలి వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

బెల్లంపల్లి టౌన్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నేడు జరిగిన టీఆర్ఎస్ బహిరంగ సభకు బెల్లంపల్లి ప్రాంతం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో గురువారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు నర్సింగం, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతారాణి, ఎంపీపీ పొట్లపల్లి సుభాష్‌రావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు రాజ్‌కుమార్, వంశీ కృష్ణారెడ్డి, బత్తుల సుదర్శన్, టీఆర్ఎస్ నాయకులు మహేశ్‌కుమార్, భీమాగౌడ్, భానయ్య, అశోక్‌గౌడ్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో బహిరంగ సభకు తరలి వెళ్లారు. అంతే కాకుండా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నాయకులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, ఎన్ఎస్ఎల్ రాష్ట్ర కార్యదర్శి కొండగొర్ల శ్రీనివాస్, నాయకులు రామకృష్ణ, టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్, నాయకులు రవీశ్వర్, శ్రీనివాస్, మరికొంత మంది నాయకులు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చందు

నెన్నెల: యువజన కాంగ్రెస్ నెన్నెల మండల అధ్యక్షుడిగా దమ్మిరెడ్డిపేటకు చెందిన ఆస్తి చందు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చందుకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్, నాయకులు కార్కూరి రాంచందర్, గాజు బుచ్చన్న, గట్టు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళల ఆర్థిక పురోగతికి స్త్రీనిధి'

నెన్నెల: స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక పురోగతి సాధించేందుకు స్త్రీనిధి ఉపయోగ పడుతుందని స్త్రీనిధి రీజనల్ మేనేజర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. నెన్నెల మండల కేంద్రంలోని భరతమాత గ్రామ సంఘం గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని స్త్రీనిధి అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ స్త్రీనిధిలో 3విధాల రుణం మంజూరు చేయవచ్చన్నారు. జనరల్ లోన్‌గా రూ. 25 వేలు, మైక్రోలోన్‌గా ఇద్దరికి కలిపి రూ. ఒక లక్ష, ట్రైనీ లోన్ రూ. లక్ష వరకు ప్రతి ఒక సభ్యురాలికి ఇస్తామన్నారు. స్వయం ఉపాధిరంగంలో స్థిర పడాలనుకునే ఔత్సాహి కులకు బ్యాంకు అధికారులతో సంబంధం లేకుండా రూ.లక్ష వరకు ఇస్తామన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న వెంటనే రుణం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు సత్యనారాయణ గౌడ్, ఎన్. శ్రీనివాస్, వివోఏలు గణేష్, మల్లేశ్వరి, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'పర్యావరణాన్ని సంరక్షించడం అందరి బాధ్యత'

తాండూర్: మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సీఐ జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూర్ మండలంలోని బోయపల్లి, అంకుశం, చౌటపల్లి గ్రామాల్లో పోలీసులు, గ్రీన్ ఫోర్స్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించి 2000మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ జనార్దన్‌రెడ్డి, ఎస్సై కొత్తపల్లి రవి, సర్పంచ్ మిట్ట వేణులు మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలి అంటే చెట్లను విరివిగా పెంచాలన్నారు. పిల్లలు పుట్టిన రోజు జరుపుకునే వేడుకలతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్, మునార్కర్ మల్లేష్, మాసాడి శశి, ఆయా గ్రామాల్లోని యువత, ప్రజలు పాల్గొన్నారు.

'హరితహారం ప్రకృతికి వరం'

బెల్లంపల్లి టౌన్: ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం ప్రకృతికి వరం అని బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజలింగు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అంతే కాకుండా విద్యార్థులకు హరితహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ కటుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ కొద్ది రోజులుగా హరితహారం కార్యక్రమంపై ప్రజలను విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు సదస్సులు, ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రాజన్న, కోశాధికారి ఎన్ ప్రభాకర్, ప్రతినిధులు రాజమల్లు, సమ్మయ్య, పెద్ద సంఖ్యలో లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాలలో మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'అభ్యసనాభివృద్ధికి త్రీఆర్స్ దోహదం'


తాళ్లపేట ఉన్నత పాఠశాలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మానిరింగ్ బృందం సభ్యులు

దండేపల్లి: విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధికి త్రీఆర్స్ ఎంతో దోహదపడుతాయని, దానిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు పత్తి సత్తయ్య, నీలదేవి, ఆనందర్‌రావులు ఉపాధ్యాయులకు సూచించారు. త్రీఆర్స్, అభ్యాసనాభివృద్ధి (ఎల్ఈపి) కార్యక్రమంపై గురువారం దండేపల్లి మండలం ద్వారక, తాళ్లపేట ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న త్రీఆర్స్ కార్యక్రమ తీరును తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసనాన్ని అభివృద్ధి చేసేందుకు త్రీఆర్స్ కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. త్రీఆర్స్ ద్వారా విద్యార్థులకు చదవడం, రాయడం, గణితం ప్రతి విద్యార్థికి నేర్పించాలన్నారు. 60 రోజుల పాటు త్రీఆర్స్‌పై ఉపాధ్యాయులందరు సమష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను ప్రత్యేక జట్టుగా విభజించి వారిలో అభ్యసనం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగు, ఇంగీష్ ఎలా చదువుతున్నారు, కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం తదితర సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దత్తుమూర్తి, మంద మల్లయ్య ఉన్నారు.

కాసిపేట మండలంలో..

కాసిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు జిల్లా మానిటరింగ్ టీం గురువారం కాసిపేట మండలంలో పర్యటించింది. ఇందులో భాగంగా కాసిపేట కస్తూర్బా పాఠశాల, రేగుల గూడెం ఆశ్రమ పాఠశాలతో పాటు కోమటిచేను పాఠశాలలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈసందర్భంగా జిల్లా పరిశీలకుల బృందం జీ.హనుమాన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు చదవడం, రాయడం, ఆర్థిమెటిక్ సామర్థ్యంపై పరీక్షలు నిర్వహించి పరిశీలిస్తామన్నారు. ఈ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని పేర్కొన్నారు.

దీని ఆధారంగానే వార్షిక ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దామోదర్, ఉపాధ్యా యులు అరవింద్ కుమార్, ఇబ్రహీం, రాంమోహన్‌రావు, సీఆర్‌పీలు రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

తాండూర్: గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి సూచించారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పాగిడి చిరంజీవి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో టీఆర్ఎస్ పార్టీ విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. 58, 59 జీవోల కింద ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని, రేచిని రోడ్ రైల్వే స్టేషన్‌లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్గం తిరుపతి, మండల నాయకులు శేషగిరి, మల్లయ్య, సుధీర్‌గౌడ్, హనుమంతరావు, వెంకటేష్, నాగయ్య, రాజేంద్రప్రసాద్, మల్లేష్, శ్రీనివాస్, హరీష్ పాల్గొన్నారు.

19న ఉత్తమ ఫొటోల పోటీలు

మంచిర్యాల టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 19న గర్మిళ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఫొటో గ్రఫీల పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ జోన్ చైర్ పర్సన్ వొల్లాల సత్యయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తాము తీసిన ఫొటోలు సందేశ పూర్వకం, సామాజిక నేపథ్యం, గిరిజన జాతరలు, బోనాలు, బతుకమ్మ పండుగ, రమణీయ దృశ్యాలు, స్వచ్ఛ భారత్‌తో కూడినవి ఈ నెల 17లోపు పంపాలని కోరారు. విజేతలకు బహుమతులు ప్రధాన చేయనున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు 9849113699 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కళాశాలల బంద్ విజయవంతం


మంచిర్యాలలో తరగతులు బహిష్కరించి బయటకు వస్తున్న విద్యార్థులు

మంచిర్యాల టౌన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఇచ్చిన కళాశాలల బంద్ మంచిర్యాలలో విజయవంతం అయింది. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోకి ఏబీవీపీ నాయకులు వెళ్లి తరగతులను బహిష్కరించి విద్యార్థులను బయటకి పంపించివేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ఇసారపు సాయికృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్‌బాబు, జోనల్ ఇంచార్జి వంశీ, నాయకులు కృష్ణ, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియం సిబ్బంది ఎంపికకు నేడు ఇంటర్వ్యూలు

ఆసిఫాబాద్‌రూరల్: కెరమెరి మండలం జోడేఘాట్‌లోని కుమరం భీం స్మృతి చిహ్నం, మ్యూజియం నిర్వహణ ఉద్యోగాల నియామకానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉట్నూర్‌లోని కుమరం భీం కాంప్లెక్స్‌లోని పీఎంఆర్‌సీ భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణనాయక్ అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

సీఎం సభ రూటులో 'ఆర్టీసీ'

● ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

పోచంపాడ్‌లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు ఆర్టీసీ బస్సులను ఎక్కువ సంఖ్యలో కేటాయించారు. మొత్తం 130 బస్సులకు గాను 100కు పైగా సీఎం బహిరంగ సభకు తరలివెళ్లాయి. దీంతో ఆర్టీసీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కొద్దిపాటి బస్సులు నడపడంతో బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సుల్లో సీట్ల కోసం పోటీపడ్డారు. సీఎం సభ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలకు బస్సులు రద్దు చేసినట్లు స్టేషన్‌లో పోస్టర్ అతికించారు.

(ఆంధ్రజ్యోతి, నిర్మల్ ఫొటోగ్రాఫర్)


నిజామాబాద్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

డీజీఎం పర్సనల్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్తరంజన్‌కుమార్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి డీజీఎం పర్సనల్‌గా గురువారం చిత్తరంజన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ నాయకులు చిత్తరంజన్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికి మాట్లాడారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చిత్తరంజన్‌కుమార్ 1990లో సంక్షేమాధికారిగా చేరి అంచెలంచెలుగా డీజీఎం పర్సనల్ అధికారి స్థాయికి ఎదిగాడన్నారు. బెల్లంపల్లి ఏరియాలో పని చేసిన కాలంలో కార్మికులతో, యూనియన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు కొనసాగించాడని పేర్కొన్నారు.

'ఉనికి కోల్పోతామనే వారసత్వాన్ని అడ్డుకున్నారు'



7ఎల్‌ఈపీ గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న మల్లయ్య

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో వీఆర్‌ఎస్ అమలైతే తమ ఉనికి ప్రశ్నార్థకమౌతుందని జాతీయ సంఘాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య పేర్కొన్నారు. గురువారం 7ఎల్‌ఈపీలో జరిగిన గేట్‌మీ టింగ్‌లో ఆయన మాట్లాడారు. ఓఅజ్ఞాత వ్యక్తితో కోర్టులో కేసు వేయించి రద్దుకు కా రణమైన జాతీయ సంఘాలు సమ్మె పేరుతో కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నంచే సి విఫలమయ్యాయని మల్లయ్య తెలిపారు. కోర్టు తీర్పులకు లోబడి వీఆర్‌ఎస్ అ మలు చేసేలా చూడాలని సీఎం కేసీఆర్ సంస్థ సీఎండీని ఆదేశించారని, త్వరలో వీ ఆర్‌ఎస్ కల సాకారం అవుతుందని మల్లయ్య తెలిపారు. జాతీయ సంఘాల తప్పుడు విధానాల కారణంగా 10వ వేజ్‌బోర్డు ఆలస్యం అవుతోందని ఆరోపించారు. పెన్షన్‌పై చేసుకున్న ఒప్పందంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నట్టు మల్లయ్య తెలిపారు. మెరుగైన వేతనాలు సాధించే సత్తా వారికి లేదన్నారు. ఈగేట్‌మీటింగ్‌లో నాయకులు సారంగపాణి, ఐలిశ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, ప్యారెమియా, శంకర్‌నాయక్, స్వామి, కొంగరరవీందర్, ఎల్కపల్లి సదయ్య, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

బొగ్గు కంపెనీల్లో 'స్వచ్ఛ్ పఖ్‌వాడ'

● కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి ఆదేశం

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ నెల 16 నుంచి పక్షం రోజుల పాటు 'స్వచ్ఛ్ పఖ్‌వాడ' కార్యక్రమాన్ని బొగ్గు పరిశ్రమల్లో నిర్వహించాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ ఆదేశించారు. సింగరేణి కూడా ఇందులో పాల్గొనాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి టెలీ కాన్ఫరెన్సులో సూచించగా పాటించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సింగరేణి సీఎండీ శ్రీధర్ తెలిపారు. ఉన్నతాధికారులతో గురువారం శ్రీధర్ వెంటనే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. స్వచ్ఛ్ పఖ్‌వాడ (పరిశుభ్రత-పారిశుధ్యం)పై పక్షం రోజులు కార్యక్రమానికి స్వాతంత్రం దినోత్సవం నాడు శ్రీకారం చుట్టి ఈ నెల 16 నుంచి అన్ని బొగ్గు గనుల పరిశ్రమల్లో నిర్వహించాలన్నారు. అన్ని ఏరియాల్లో దీనికి సంబంధించిన కార్యక్రమాలపై పోటీలు జరిపి ఫలితాలను, నివేదికలను తమకు పంపాలని, అత్యుత్తమ కార్యక్రమ నిర్వాహకులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఆయా ఏరియాల్లోని ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, మొక్కలు నాటడం, వంటి పోటీలు ఉంటాయని సింగరేణిలోని 11 ఏరియాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఎండీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇక్కడ సింగరేణి పీఆర్‌ఓ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ విఫలం

● ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

గోదావరిఖని: కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ విఫలమైందని ఏఐటీయూసీ అధ్యక్షులు వై గట్టయ్య ఆరోపించారు. యూనియన్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ టీబీజీకేఎస్ తన గుర్తింపు కాలంలో కార్మికుల సమస్యలు గాలికొదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కార్మికులందరూ తమ యూనియన్ వైపు చూస్తున్నారని, పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. టీబీజీకేఎస్ నాయకులు వారసత్వం ఇప్పిస్తామని కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యూనియన్లు మార్చే నాయకుల మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. జాతీయ సంఘాల నుంచి ప్రాంతీయ సంఘానికి వచ్చిన నాయకులు వేజ్‌బోర్డు సమస్యల పరిష్కార జాప్యంపై ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, భాస్కర్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, అశోక్, చేరాలు, పరమాత్మ, జగదీశ్వర్ పాల్గొన్నారు.

పొత్తు దిశగా అడుగులు..

● ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్ల మధ్య చర్చలు

● విధి విధానాలపై త్వరలో తుది రూపం

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

త్వరలో జరగనున్న సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల మధ్య పొత్తు కుదరనుంది. ఈ రెండు యూనియన్లు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నాయి. మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఖమ్మం జిల్లాలలోని మొత్తం 11 ఏరియాలతో పాటు హైదరాబాద్ కార్పొరేట్‌లో కూడా ఎన్నికలు జరుగుతాయి. 2012 జూన్‌లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఎన్నికైంది.

నాలుగు సంవత్సరాల కాల పరిమితి 2016 ఆగస్టులోనే ముగిసింది. ఎట్టకేలకు ఈనెల 14న డిప్యూటీ సీఎల్‌సీ సింగరేణి యూనియన్ ఎన్నికల అధికారి శ్యాంసుందర్‌రావు నేతృత్వంలో హైదరాబాద్‌లో సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఎన్నికల తేదీని, పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య పొత్తుపై చర్చలు జరుగుతున్నాయి. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జీ.సంజీవరెడ్డి ఈ పొత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలపై చర్చ జరుగుతోంది. 2012లోనూ ఈ రెండు యూనియన్ల మధ్య చర్చలు జరిగినప్పటికి పొత్తు విఫలమైంది. గతంలో ఏఐటీయూసీతో టీఎన్‌టీయూసీ పొత్తు పెట్టుకున్న దాఖలాలున్నాయి.

చర్చలు జరుగుతున్నాయి....

జనక్‌ప్రసాద్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి



పొత్తు కోసం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. వీలైతే ఈ నెల 14లోపే పొత్తు ప్రక్రియను పూర్తి చేసుకుంటాం. విధి విధానాలపై మాత్రమే చర్చించుకోవాల్సి ఉంది. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ పొత్తు భవిష్యత్‌లో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే మేము చొరవ చూపుతున్నాం.

కేంద్ర నాయకత్వం చర్చిస్తోంది

సీతారామయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి



ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి పొత్తుపై చొరవ చూపుతున్నారు. మా యూనియన్ కేంద్ర నాయకులు కూడా చర్చిస్తున్నారు. మొత్తానికి పొత్తు అవకాశాలను కాదనలేం. చర్చలైతే జరుగుతున్నాయి. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సాధన కోసం పొత్తు విషయంలో పాజిటీవ్‌గానే ఉన్నాం.

'డిప్లొమా అభ్యర్థులకు ప్రమోషన్లు కల్పించాలి'

శ్రీరాంపూర్: సింగరేణి విధులు నిర్వహిస్తూ మెకానికల్, ఎలక్ట్రికల్ డిప్లొమా అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 2016లో జరిగిన మెకానికల్, ఎలక్ట్రికల్ అర్హత పరీక్షలో అసిస్టెంట్ ఫోర్‌మెన్, ఎలక్ట్రికల్ ట్రైనీగా 40మంది, అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్ ట్రైనీగా 64 మంది కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారన్నారు. కంపెనీలో సంవత్సరం శిక్షణ కాలం పూర్తి చేసుకుని 2017లో జరిగిన పరీక్షలో పాసై 64మంది మెకానికల్, 40మంది ఎలక్ట్రికల్‌లో అర్హత పొంది ఉన్నారని పేర్కొన్నారు. దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా వారికి ఇంతవరకు ప్రమోషన్లు కల్పించలేదన్నారు. దీంతో వారికి రావాల్సిన అలవెన్సులు, ప్లేడేలు కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే యాజమాన్యం వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కోరుకున్న ప్రాంతంలో ప్రమోషన్ కల్పించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, నాయకులు ప్రసాద్‌రెడ్డి, సత్తయ్య, మురళీచౌదరి, చిట్యాల పోశం, నాగభూషణం, విజయ్‌కుమార్, అర్జున్, శంకరయ్య, రాఘవరాజు, సదానందం, భాస్కర్‌రావు, బాపు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'రక్షణ సూత్రాలు పాటించాలి'

శ్రీరాంపూర్: రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తికి పాటు పడాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-7గనిలో జూలై మాసంలో ఉత్పత్తి లక్ష్యసాధనలో భాగస్వాములైన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి మాట్లాడారు. ఆర్కే-7గని ఉత్పత్తి లక్ష్యసాధనలో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాఫర్, గ్రూప్ గనుల ఏజెంట్ జాన్‌ఆనంద్, అధికారులు ఫణి, సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, లింగమూర్తి పాల్గొన్నారు.

చార్జిషీట్, బదిలీలకు భయపడేది లేదు

● హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం హెచ్‌ఎంఎస్ నాయకులపై చార్జిషీట్లు, బదిలీలు చేస్తే భయపడేది లేదని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో వారు మాట్లాడుతూ యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. సమ్మె సందర్భంగా మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన నాయకులకు చార్జిషీట్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జీడీకే 1, 5వ గనులపై గేట్‌మీటింగ్‌లో జాతీయ సంఘాల జేఏసీ ప్రధాన నాయకులు పాల్గొంటే పిట్ నాయకులపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అలాగే ఓసీపీ డంప్‌యార్డుల్లో బొగ్గు కాల్చివేస్తున్నారని, దీనిపై యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వీ ప్రతాపరావు, ఖయ్యూం, మొగిలి, గౌహర్‌బేగ్, రాజయ్య, బాలయ్య, శ్రీనివాస్, చాంద్, రాంచందర్, రాజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

సింగరేణిలో అప్రకటిత ఎమర్జెన్సీ..


శ్రీరాంపూర్: సింగరేణిలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తూ కార్మిక సంఘాల హక్కులను హరించి వేస్తున్నారని హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. గురువారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంస్థలో అధికారులు తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కార్మిక సంఘాలను అణిచి వేస్తున్నారని పేర్కొన్నారు. టీబీజీకేఎస్ యాజమాన్యంతో కుమ్మక్కై ఇతర యూనియన్లను గనుల వద్దకు రాకుండా, గేట్ మీటింగులు పెట్టకుండా కోడ్ ఆఫ్ డిసిప్లేన్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కార్యదర్శి తిరుపతిగౌడ్, జీవన్‌జోయల్, కరీముల్లా, వినయ్, ముస్కె మల్లేష్, రాజేంద్రప్రసాద్, కొమ్ము వెంకన్న, గండి సతీష్, తిరుపతిరెడ్డి, అశోక్, సారయ్య, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

'కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న యాజమాన్యం'

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి యాజమాన్యం సమస్యలపై ప్రశ్నించే వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని హెచ్‌ఎంఎస్ ఆర్జీ-2 నాయకులు ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్జీ-1,2 ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచినప్పటి నుంచి కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా కృషిచేసినట్టు తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో రామయ్య, మామిడి తిరుపతి, ప్రభాకర్, బర్ల రవీందర్, ఆరిఫ్, సమ్మయ్య, సత్యనారాయణ, సమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.

'కార్మికుల ప్రయోజనాలే ఏఐటీయూసీ లక్ష్యం'

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికుల ప్రయోజనాలే ఏఐటీయూసీ ప్రధాన లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లోని ఆర్కేన్యూటెక్ గని రెండో బదిలీ గేట్ మీటింగ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ నెల 17,18 తేదీల్లో రాంచీలో జరగబోయే వేజ్‌బోర్డు సమావేశంలో కార్మికులకు ఫిట్‌మెంట్ బెనిఫిట్ అమలయ్యే అవకాశం ఉందన్నారు. రూ.46కోట్ల నష్టంతో ఉన్న పెన్షన్ లోటును పూడ్చేందుకు యాజమాన్యం వాటాగా 7శాతం చెల్లించేందుకు బొగ్గు సంస్థలను ఒప్పించడం జరిగిందన్నారు. పోస్టు మెడికేర్ స్కీం ద్వారా రిటైర్డు కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ.18వేలు యాజమాన్యం వాటాగా చెల్లిస్తాయన్నారు. మొదటి క్యాటగిరి కార్మికులకు 5వేల జీతం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాజీసైదా, ఉపాధ్యక్షుడు భీమరాజు, కోశాధికారి క్రిష్ణమూర్తి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్యాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత సీతారామయ్య



మాట్లాడుతున్న కోయెల్‌కార్ గోవర్ధన్

పారిశుధ్య చర్యలు చేపట్టాలి

- స్వచ్ఛభారత్ జిల్లా చైర్మన్ గోవర్ధన్

బెల్లంపల్లి టౌన్: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని స్వచ్ఛభారత్ జిల్లా చైర్మన్ కోయెల్‌కార్ గోవర్ధన్ పిలుపునిచ్చారు. గురువారం బెల్లంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నదని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో చెత్త తొలగించేందుకు తోపుడు బండ్లు కొనుగోలు చేయగా, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మంచిర్యాల తదితర మండలాల్లో వినియోగించడం లేదని విమర్శించారు. వీటిని అధికారులు వెంటనే వినియోగంలోకి తేవాలని కోరారు. మరుగుదొడ్ల కోసం ప్రభుత్వం రూ. 12వేలు, ఇంకుడుగుంతల కోసం రూ. 4,500 చొప్పున అందజేస్తున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్, గంధం రమేష్, మండల అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సదానందం, నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ డిమాండ్

మంచిర్యాల టౌన్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బండపల్లి రాజన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం ప్రారంభమై మూడేళ్ళ గడుస్తున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. బీజేపీ అధికారంలో వస్తే మూడు నెలల్లో ఎస్సీల్లో ఉన్న ఉప కులాలను నాలుగు గ్రూపులుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడి తేవడంలో జాప్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల ఇన్‌చార్జులు మంత్రి మల్లేష్, గొడిసెల దశరథం, ఓరగంటి సత్యం, మంచిర్యాల మండల అధ్యక్షుడు ఆనంద్, అధికార ప్రతినిధి చంద్రశేఖర్, నాయకులు నోముల సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి జీవన్, తాండూర్ మండల ఇన్‌చార్జి కొండ్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలి

-జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు

మంచిర్యాల టౌన్: జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవికాంత్‌రావు గురువారం జారీ చేసిన సర్క్యులర్‌లో ఆదేశించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి ఉమేష్ చేసిన వినతి మేరకు ఈ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు డీఈఓ తెలిపారు.

నేడు యూనివర్సల్ బ్యాంకు ఎన్నికలు

మంచిర్యాల టౌన్: 'యూనివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ మంచిర్యాల పాలక మండలి ఎన్నికలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ భాగంగా గురువారం వరకు 21 నామినేషన్లు రాగా 11 నామినేషన్లను తిరస్కరించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అనంతరం ఆఫీస్ బేరర్ల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్లు ఆమోదం పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నీలివిప్లవంపై నీలినీడలు

- ● సిద్ధంగా చేపపిల్లలు
- ● వర్షాలు లేక నిండని చెరువులు
- ● నిరాశలో మత్స్యకారులు

నెన్నెల: జిల్లాలో నీలివిప్లవంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. వానాకాలం మొదలై రెండు నెలలు గడిచిపోయినా నేటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక ఏ ఒక్క చెరువూ నిండలేదు. దీంతో చేపపిల్లలను వదిలే కార్యక్రమం నిలిచిపోగా, మత్స్యకారుల్లో ఆందోళన నెలకొన్నది.

● గతేడాది ఉత్సాహంగా..

చేపల పెంపకంపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్రప్రభుత్వం భావించింది. ఈమేరకు నీలివిప్లవం పేరిట గతేడాది నుంచి వంద శాతం సబ్సిడీపై చేపపిల్లలను అందజేస్తున్నది. ఈ పథకం వల్ల మత్స్యకారులకు జీవనోపాధితో పాటు చేపల ఉత్పత్తి పెరిగి, ప్రజలకు పౌష్టికాహారం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో గతేడాది వర్షాకాలం ప్రారంభంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసినా, ఏర్పాట్లలో జాప్యం వల్ల చెరువుల్లో చేపపిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఆలస్యంగా ప్రారంభించారు. దీంతో చెరువుల్లో నీరు తగ్గే సమయానికి చేపలు ఆశించినస్థాయిలో పెరగలేదు. దీంతో మత్స్యకారులకు అంతగా గిట్టుబాటు కాలేదు. కానీ ఈ ఏడాది అందుకు భిన్నంగా వర్షాకాలం ప్రారంభంలోనే చేపపిల్లలు వదిలేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారు. వేసవి కాలంలోనే చేపవిత్తనాలకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. వానలు పడి చెరువుల్లో నీరు చేరిందే తడవు చేపపిల్లలను వదిలేందుకు సిద్ధమయ్యారు. కానీ వానకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా వర్షాలు లేక చెరువుల్లో నీరు చేరలేదు. దీంతో ఇంత వరకు చేప పిల్లలను వదిలే కార్యక్రమం మొదలుకాలేదు.

●40 శాతం నీరున్నా..

పరిస్థితి చేయి దాటిపోతుండడంతో అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కనీసం 40 శాతం నీరున్న చెరువుల్లో చేప పిల్లలను వదలాలని నిర్ణయించారు. ప్రస్తుతం అలాంటి చెరువులను గుర్తించే పనిలో తలమునకలయ్యారు. మోస్తారు వర్షాలు కురిసినా నిల్వ ఉన్న నీటికీ, వచ్చే వరద నీరు తోడై చేప పిల్లలు బతుకుతాయని భావిస్తున్నారు. కాగా, పూర్తిగా నిండని చెరువుల్లో చేపపిల్లలు వదిలితే కప్పలు, కొంగల బెడద ఉంటుందని మత్స్యకారులు అభిప్రాయపడుతున్నారు. కొత్తగా నీరు చేరిన చెరువుల్లో అప్పటికప్పుడే నాచు, గడ్డి పెరగదనీ, దీంతో మేతలేక చేపలు ఆశించినంత ఎదగవని చెబుతున్నారు. ఆలస్యంగా వదిలే చేప పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వమే దాణా సరఫరా చేయాలని కోరుతున్నారు.



గతేడాది వానాకాలంలో చెరువులో చేపలు వదులుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య (ఫైల్)

● 161 చెరువులు ఎంపిక

ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై అందజేసే చేపపిల్లలను గతేడాది జిల్లాలోని 108 చెరువుల్లో మాత్రమే వదిలారు. ఈ ఏడాది ఇందుకోసం 161 చెరువులను ఎంపిక చేశారు. వీటిలో కోటీ 25 లక్షల చేపపిల్లలను వదలాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపపిల్లల కొనుగోలు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. నీటిలో కింద, మధ్య, పైన ఆహారాన్ని సేకరించుకోగలిగే బొచ్చె, రహు, మెరుగు రకాలను ఎంపిక చేశారు. ఈ రకాలు మన జిల్లా వాతావరణానికి తట్టుకొని తక్కువ కాలంలో ఎక్కువ బరువు తూగుతాయని అధికారులంటున్నారు. సబ్సిడీ చేపలతో జిల్లాలో 69 సహకార సంఘాల్లోని 4880 మంది సభ్యులకు లబ్ధి చేకూరనుంది. వీరితోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధి లభిస్తుంది. అలాంటి వారతా వానలు లేక పోవడంతో నిరాశచెందుతున్నారు.

● ప్రభుత్వమే దాణా పంపిణీ చేయాలి

-కే రమేశ్, మత్స్యసహకార సంఘం కార్యదర్శి, నెన్నెల



చేప పిల్లలను ఎంత తొందరగా నీటిలో వదిలితే అంత ఎక్కువగా ఎదుగుదల ఉంటుంది. పంపిణీ చేసే చేపపిల్లలు ఒకే చోట ఎక్కువగా ఉండడంతో వయసు పెరుగుతుందే తప్ప అవి శారీరకంగా ఎదగవు. ఇప్పటికి వానలు కురిస్తే చేప పిల్లలను వేసుకోవచ్చు. మన దగ్గర వేసవిలో ఎండిపోయే చెరువులే ఎక్కువగా ఉన్నాయి. వచ్చే వేసవిలోపు చేపలు పెరగాలంటే ప్రభుత్వం ఉచితంగా దాణా సరఫరా చేయాలి.

● నిరాశలో ఉన్నాం

-మంచర్ల పోశం, మత్స్యకారుడు, నెన్నెల



గత సంవత్సరం ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై అందజేసిన చేప విత్తనాలతో చెరువుల్లో మత్స్య సంపద విరివిగా పెరిగింది. ఈ ఏడు కూడా చేపపిల్లలను చెరువుల్లో వదలాలను కున్నప్పటికీ వరుణుడి కరుణ లేదు. ఇప్పటికి రెండు నెలల వానకాలం దాటిపోయింది. నీటితో కళకళలాడాల్సిన చెరువులు వెలవెలబోతున్నాయి. ప్రభుత్వం ఇస్తున్న చేయూతతో లబ్ధి పొందాలనుకుంటున్నప్పటికీ ప్రతికూల పరిస్థితులతో మత్స్యకారులందరూ నిరాశలో ఉన్నారు.

● 40 శాతం నీరున్న చెరువులను గుర్తిస్తున్నాం

-డీ సత్యనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి



వర్షాభావంతో పథకం అమలు కష్టమవుతున్నది. 40 శాతం నీరున్న చెరువుల్లో చేప పిల్లలు వదలాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఓ మోస్తరు వానలు కురిసినా చెరువుల్లో నీరు చేరుతుంది. అలాంటి చెరువులను గుర్తించే పనిలో ఉన్నాం. అక్కడి సహకార సంఘం కోరితే ఈపాటికి అక్కడ నమోదైన వర్షపాతాన్ని బట్టి గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఇస్తే సబ్సిడీ చేపపిల్లలు సరఫరా చేస్తాం. ఇప్పటికైనా వానలు కురిస్తే చేపపిల్లలను చెరువుల్లో వదులుకోవచ్చు. పథకం అమలు చేసేందుకు శాఖపరంగా అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాం.

నిధుల్లేక.. కదల్లేక!

మందమర్రిలో అటకెక్కిన తోళ్ల పరిశ్రమ

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

సమైక్యరాష్ట్రంలో మంచిర్యాల ప్రాంతంలోని వేలాది మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రారంభించిన తోళ్లపరిశ్రమ అర్ధంతరంగా మూతపడింది. అప్పటి పాలకుల నిర్లక్ష్యం, ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల పట్టనితనంతో ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టు అటకెక్కింది. దీంతో ప్రారంభం నాటికే శిక్షణ పొందిన 500మంది ఉద్యోగార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(లిడ్‌కాప్) ఆధ్వర్యంలో మందమర్రిలో తోళ్ల పరిశ్రమకు 2007 ఫిబ్రవరి 1న మాజీ మంత్రి వినోద్ శంకుస్థాపన చేశారు. అప్పట్లో పెద్దపల్లి ఎంపీగా వెంకటస్వామి ఉండడంతో ఇక తోళ్ల పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. మందమర్రిలో స్థలం సిద్ధంకాగానే 500మందికి శిక్షణ ఇచ్చారు. 2009 ఫిబ్రవరి 23న అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా తోళ్ల పరిశ్రమను అట్టహాసంగా ప్రారంభించారు.

● రూ.2కోట్లు విడుదల

తోళ్లను కొనుగోలు చేయడం మొదలు శుద్ధిచేయడం, వాటితో పలు రకాల ఉత్పత్తులు తయారుచేసి, మార్కెటింగ్ చేసే ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి చూపాలనేది ప్రభుత్వ లక్ష్యం. కానీ నాటి పాలకులు ప్రారంభంలోనే ఇక్కడి తోళ్ల పరిశ్రమపై శీతకన్ను వేశారు. కేవలం రూ.2 కోట్లు మాత్రమే విడుదల చేయడంతో పనులు ముందుకు సాగలేదు. దీంతోపాటు తెలంగాణలో మంజూరు చేసిన వరంగల్, సిద్దిపేట తోళ్ల పరిశ్రమలకూ అరకొర కేటాయింపులే చేశారు. వచ్చిన నిధుల్లోంచి మందమర్రిలో రూ.20 లక్షలతో ఓ షెడ్డు నిర్మించారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్, ఈ షెడ్డు వద్దే ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత పైసా నిధులు విడుదల కాలేదు.

● ఎన్ని విజ్ఞప్తులు చేసినా..

రాష్ట్రవిభజనకు ముందు, ఆ తర్వాత ఇక్కడి ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపానపోలేదు. చెన్నూర్ శాసనసభ్యుడిగా ఉన్న నల్లాల ఓదెలు శాసనసభలో పలుసార్లు లెదర్‌పార్క్ అంశాన్ని ప్రస్తావించారు. అయినా ఎలాంటి స్పందన కనిపించలేదు.

● 24 ఎకరాల్లో పిచ్చిమొక్కలు

లెదర్ పార్క్ ప్రారంభానికి నోచుకోకపోవడంతో 24 ఎకరాల ప్రాంగణం పిచ్చిమొక్కలతో నిండిపోయింది. నిర్వహణ లేక భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నది. సమైక్య రాష్ట్రంలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం లెదర్‌పార్కును పట్టించుకోకపోవడంపై నిరుద్యోగుల్లో నిరాశ అలుముకున్నది. ఇప్పటికైనా నిధులు విడుదల చేసి లెదర్‌పార్క్‌ను ప్రారంభిస్తే వేలాది మందికి ఉపాధి దొరుకుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.





తోళ్ల పరిశ్రమ స్థలం వద్ద వెక్కిరిస్తున్న శిలాఫలకాలు

● ప్రారంభానికి ప్రయత్నిస్తున్నా: విప్ నల్లాల ఓదెలు

తోళ్ల పరిశ్రమ సమైక్య రాష్ట్రంలోనే ప్రారంభమై, సమైక్యరాష్ట్రంలోనే మూతపడింది. అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి వచ్చింది. స్వరాష్ట్రంలో దీనిని ప్రారంభించేందుకు నా వంతుగా ప్రయత్నాలు చేస్తున్నాను. సంబంధిత అధికారులను, మంత్రిని కూడా కలిసి విజ్ఞప్తి చేశాను. గతంలో పలుమార్లు ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాను. తప్పకుండా సాధిస్తాను.

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ంవైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలూ తరలొచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు చప్పట్లు, ఈలలతో సభను హోరెత్తించారు. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.


- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్


సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న కళాకారులు





నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద సభావేదికపై టీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు


ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్


పోలీసుల బందోబస్తు






ప్రాంగణంలో పులిహోర తింటున్న రైతులు



ఎస్సారెస్పీ వద్ద స్తంభించిన ట్రాఫిక్


వర్షానికి పరదా అడ్డుపెట్టుకున్న పోలీసులు




సభావేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్


శంకుస్థాపన పనులకు పూజ చేస్తున్న కేసీఆర్


సభా ప్రాంగణంలో ఎండవేడిమికి పేపర్లను అడ్డుపెట్టుకున్న మహిళలు


ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం


పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి


సభలో కేసీఆర్‌కు సన్మానం

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్‌ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం ఫాస్పేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	R	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	P	E	T	E

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్




యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

నేడే బ్రహ్మాండమైన విడుదల



[ASIAN LAXMIKALA CINEPRIDE] - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

[ASIAN SPB MULTIPLEX KUKATPALLY] - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

[ASIAN] అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

[ASIAN RADHIKA] కాప్రా 10.40,1.25,4.30,10.30

[ASIAN SHIVA GANGA] దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

[ASIAN CINE SQUARE UPPAL] - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

[ASIAN SHAH SHAHENSHAH] షా షహెన్‌షా - చింతల్

[PRASADS] ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 8.45,8.45,11.30, 11.45,2.45,4.00,5.15,7.45,9.45,11.00

[PVR CINEMAS INORBIT MALL] 10.20,11.25,1.30,4.40,7.50,11.00

[PVR CINEMAS RK COMPLEX] ఎ/సి - 10.00,4.10,7.40,11.10

[PVR CINEMAS CENTRAL MALL] 10.10,1.20,4.20,7.50,11.00

[PVR CINEMAS FROUM MALL] 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

[INOX] 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

[INOX] 10.00,1.00,4.05,7.10,10.15

[Cinemas AMEERPET] 10.00,1.00,4.10,7.15,10.25

[Cinemas SHAMEERPET] ఎ/సి - 10.00,1.00,7.10,10.20

[Cinépolis KUKATPALLY] 10.00,1.05,4.10,5.00,7.15,10.20

[Cinépolis] 10.00,1.05,4.10,7.15,8.00,10.20

[Cinépolis ATTAPUR] 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

[TIVOLI SECUNDERABAD] ఎ/సి - 10.40,4.40,10.50

[Cine Planet] కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

[MIRAJ CINEMAS] 10.50,1.50,8.00,11.00

[T] ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

[Cinetown MIYAPUR] సినీటౌన్ - మియాపూర్

[KVK MULTIPLEX] 10.45,1.45,4.45,10.30

[ASIAN CINEMAS] - హన్మకొండ 10.30,4.25,10.15

[GEETHA ASIAN] - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

[SVC] ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

[SVC] **మహాలక్ష్మి** కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 8.45,12.00,2.30,3.15,6.30,9.45,10.45
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15
PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

'భగీరథ'లో నాణ్యత లేకుంటే చర్యలు తప్పవు

- సకాలంలో పూర్తి చేయాలి
- డిసెంబర్ కల్లా ఇంటింటికి తాగునీరు
- కలెక్టర్ బుద్ధ ప్రకాష్



స్టోరేజి బావుల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ బుద్ధ ప్రకాష్

ఇచ్చోడ: వాటర్ గ్రిడ్, మిషన్ భగీరథ పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ బుద్ధ ప్రకాష్ కాంట్రాక్టర్లను హెచ్చరించారు. గురువారం ఆయన ఇచ్చోడ పంచాయతీ పరిధిలోని బల రాంనాయక్ తండా సమీపంలో మిషన్ భగీరథ పనులను పరిశీలించారు. పనులకు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ మోహన్‌సింగ్, వీఆర్వో నాగోరావ్, సిబ్బంది ఉన్నారు.

బజార్‌హత్నూర్: మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి డిసెంబర్ లోపు ప్రతి ఇంటికి నీరందించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ బుద్ధ ప్రకాష్ ఆదేశించారు. జాతర్ల పంచాయతీ ఆవాస గ్రామ చింతకర్ర, మోర్కండి పంచాయతీలోని ఉప్పర్‌పల్లిలో మిషన్ భగీరథ కింద నిర్మించిన స్టోరేజ్ ట్యాంక్‌లను పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. అస్తవ్యస్తంగా ఉన్న పైపులైన్ పనులను గమనించిన కలెక్టర్ వాటిని సక్రమంగా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మాట్లాడుతూ శ్రీరాంసాగర్ నుంచి మెయిన్ పైపులైన్ ద్వారా వచ్చే నీటి కోసం స్టోరేజి ట్యాంక్‌లను తవ్వించామన్నారు. చింతకర్రలో రూ.6 లక్షల వ్యయం తో నిర్మించిన రెండు ట్యాంకుల్లో నిల్వ చేసే 40 వేల లీటర్ల నీటిని కొత్త గూడ, చింతకర్ర గ్రామాలకు, ఉప్పర్‌పల్లిలో నిర్మించిన ట్యాంక్ ద్వారా 20 వేల లీ టర్ల నీటిని ఉప్పర్‌పల్లికి సరఫరా అవుతుందని కలెక్టర్‌కి వివరించారు. అనంతరం కలెక్టర్ చింతకర్ర గ్రామస్థులతో మాట్లాడారు. కొత్తగూడ, రాంనగర్, అందుగూడ, చింతకర్ర గ్రామాలలో 100 శాతం మరుగుదొడ్లు కట్టించాలని స ర్పంచ్, ఎంపీడీవోలకు సూచించారు. గుట్ట నుంచి మొరం తరలిస్తున్నట్లు తెలుసుకుని ఎమ్మార్వోను మందలించారు. ఈఈ కృష్ణ, డీఈ సందీప్, సర్పం చ్‌లు విద్యాసాగర్, రమేష్, భీంబాయి, ఈశ్వర్ పాల్గొన్నారు. అందుగూడ ప్రాథమిక ఆశ్రమ పాఠశాలలో ఆగి, ఉపాధ్యాయుడు శంకర్ బోధిం చే తీరుపై మండిపడ్డారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జైపూర్: మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రానికి సమీపంలో జాతీ య రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమారం మం డల కేంద్రానికి చెందిన యువకుడు గొడిసెల మధు (27) మృతిచెందాడు. మోటార్ బైక్‌పై మంచిర్యాల నుంచి భీమారం వైపు వస్తూ రోడ్డు పక్కన పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో మధు తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు కావడంతో ఆపస్మారక స్థితిలోకి చేరుకున్న మధును మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు స్థానిక ఏఎస్సై నసీర్ తెలిపారు. రామారావుపేట్‌కు చెందిన మధు భీమారంలో ఉంటున్నాడు. పెగడపల్లి సింగరేణి పవర్‌ప్లాంట్ గెస్ట్ హౌజ్‌లో వంటమనిషిగా పని చేస్తున్నాడు.

నిధులను దుర్వినియోగం చేస్తున్న రాష్ట్రం

- మహిళా మోరా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుహాసిని



మాట్లాడుతున్న చిట్యాల సుహాసినిరెడ్డి

తలమడుగు: గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కోట్లాది రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని బీజేపీ రాష్ట్ర మహిళా మోరా ఉపాధ్యక్షురాలు చిట్యాల సుహాసినిరెడ్డి విమర్శించారు. గురువారం ఆమె మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ స్థాయి కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి వాటిని అమలు పర్చకుండా, కేవలం పర్సెంటేజీలు వచ్చే పథకాలను ప్రవేశపెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ మూడేళ్లలో ఎంత మంది దళితులకు భూములను పంపిణీ చేశారని నిలదీశారు. రుణమాఫీ హామీని విడతలవారీగా అమలు చేయడంతో రైతులకు రుణాలు లభించడంలేదని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు వ్యతిరేకంగా పని చేసిన మజ్లిస్ ఎజెండాను టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడం వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు. సబ్సిడీ స్ప్రింక్లర్లు, ట్రాక్టర్‌లను టీఆర్ఎస్ నాయకు లకే ఇస్తున్నారని విమర్శించారు. దీనిపై ఎంపీడీవో సునీతకు వినతి పత్రం ఇచ్చారు. బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవ్‌రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మానాజీ, మండల కన్వీనర్ స్వామి, శ్రీనివాస్, కౌలాస్, దేవన్న, రాంరెడ్డి, శిరీష్‌గౌడ్ పాల్గొన్నారు.


నులి పురుగుల నుంచి పిల్లల్ని కాపాడాలి

- డీఎంహెచ్‌వో డాక్టర్ చందు

ఆదిలాబాద్ టౌన్: పిల్లల్లో వచ్చే నులి పురుగులను నివా రించడం ద్వారా తల్లిదండ్రులు వారిని కాపాడాలని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ తొడసం చందు పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని గజిటెడ్ నెంబర్ 2 పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అంతకుముందు డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి నేతాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యా ర్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసేందుకు 2.26 లక్షల మంది 19 ఏళ్లలోపి పిల్లలను గుర్తించామన్నారు. వారందరికీ అల్బెండోజల్ మాత్రలను వేయించాలన్నారు. మొదటి రోజు మాత్రలు వేసుకోని పిల్లలకు ఈ నెల 23న మరోసారి వేయిస్తామన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, ఆర్‌బీఎస్‌కె కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌హెచ్ డీపీవో డాక్టర్ స్వామి, వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వైద్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇలాంటి కాలం చూల్లేదు!

● ఓ రైతు ఆవేదన



కుర్మపల్లిలో నారు పడని భూములు

వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతు కడారి ఎల్లయ్య



కుర్మపల్లి చెరువు దుస్థితి

"నా పేరు కడారి ఎల్లయ్య. 50 ఏళ్లుగా వ్యవసాయాన్నే నమ్ముకొని బతుకుతున్న. మా తాతలు, తండ్రులు కూడా ఈ భూమిని దున్నుకునే బతికిన్రు. ఇన్నేండ్లలో ఇలాంటి కాలం చూల్లేదు. రెండు నెలలు దాటిపాయె. ఇప్పటికీ గట్టివాన పడ్డది లేదు. పోసిన నారు ఎండిపోతున్నది. నాటేయాలంటే నీళ్లు కావాలె. బావుల్ల నీళ్లు కూడా అడుగంటినయ్. పక్కన ఉన్న కుర్మపల్లి చెరువు ఎండిపోయింది. దాని కింద 100 ఎకరాల్లో నాగలి పడలేదు."

ఇది కడారి ఎల్లయ్య ఆవేదన మాత్రమే కాదు. మంచిర్యాల జిల్లాలో ఏ రైతును కదలించినా ఇలాంటి కన్నీటి గాథలే వినిపిస్తున్నాయి. గురువారం 'ఆంధ్రజ్యోతి' మందమర్రి మండలం కుర్మపల్లి గ్రామ శివారులో కనిపించిన కొందరు రైతులను పలకరించింది. వారంతా తమ కష్టాలను వెళ్లబోసుకున్నారు. చెరువును నమ్ముకొని నార్లు పోసినవారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. నార్లు ఎండిపోతుంటే తట్టుకోలేకపోతున్నారు. వారం రోజుల్లో వర్షాలు పడకపోతే అప్పులపాలుకావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - (ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీలకు ఐదుగురు విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లిలోని బజార్ ఏరియ ఉన్నత పాఠశాలలో ఈ నెల 6వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో పాల్గొని రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థుల వివరాలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. భారతి విలేకరులకు తెలిపారు. ఎంపికైన వారిలో బాలికల 25 కేజీల విభాగంలో సంహిత 7వ తరగతి, బాలుర 40 కేజీల విభాగంలో జే. రవితేజ 9వ తరగతి, కే. ప్రశాంత్, పీ. అజయ్ 10వ తరగతి, సాయి యశ్వంత్ 42 కేజీల విభాగం, 25 కేజీల విభాగంలో ఎండీ సాధిక్ పాషా 8వ తరగతిలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ఈ క్రీడాకారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ రాజ్ మహ్మద్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వీ. సతీష్, మాస్టర్, ఉపేందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రహ్మం గారి ఆలయంలో యజ్ఞశాల ప్రవేశం



యజ్ఞం నిర్వహిస్తున్న వేదపండితులు, భక్తులు

మందమర్రి రూరల్ : పట్టణంలోని స్టేషన్ రోడ్ రెండో జోన్‌లోని వీరబ్రహ్మం గారి ఆలయంలోనూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో యజ్ఞశాల ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠ, విగ్రహ జాలాజి నిర్వహించారు. ఈ మహోత్సవంలో వీరబ్రహ్మం, గోవిందమాంబ విగ్రహ ప్రతిష్ఠాపన, లక్ష్మీనర్సింహస్వామి, అభయాంజనేయస్వామి, నాగదేవత, శనీశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠాపనం చేయనున్నారు. గోదావరిఖని నుంచి వచ్చిన వేదపండితులు ముత్తోజు వీరబ్రహ్మాచారి బృందం ఆధ్వర్యంలో ఈ యజ్ఞం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రమణాచారి, ఆలయ పూజారి కుసుమకుమార చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసుల శివబోడి పూజలు

సిర్పూర్(యూ): మండలంలోని ప్రెసిడెంట్‌గూడకు చెందిన ఆదివాసులు గురువారం గ్రామ పొలిమేరలో శివ బోడి పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో ఆదివాసులు తమ గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా తమ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి ఎలాంటి ఆపద రాకుండా కాపాడాలని వేడుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. జ్వరాల బారిన పడకుండా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామపటేల్ దుర్వా మోతీపటేల్, నాయకులు ఆత్రం బలవంత్‌రావు, సోయం సీతారాం, ఆత్రం తుకారాం, ఆత్రం జల్లు పటేల్, నైతం నానాజీ, కుమ్ర జగ్గారావు, కనక భీంరావు, గోడం రామారావు, దుర్వా చంపత్‌రావు, సోయం దౌలత్‌రావు, సోయం దినకర్‌షా తదితరులు పాల్గొన్నారు.



సహపంక్తి భోజనాలు చేస్తున్న ప్రెసిడెంట్‌గూడ గ్రామస్థులు

నేను పాలవాగును..



ప్రస్తుత పాలవాగు దుస్థితి

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) :

"నేను మంచిర్యాల జిల్లాలోని పాలవాగును. నా గట్ల వెంట పాలచెట్లు ఉండడం వల్ల నాకా పేరొచ్చింది. మందమర్రి మండలంలో 8 కిలోమీటర్లు, కాసిపేట, బెల్లంపల్లి, మండలాల్లో 14 కిలోమీటర్లు, రామకృష్ణాపూర్‌లో 3 కిలోమీటర్లు, మొత్తంగా 25 కిలోమీటర్లు పారి, గోదావరిలో కలుస్తాను. ఒకప్పుడు వర్షాకాలం వచ్చిందంటే నాకు పట్టపగ్గాలు ఉండేవి కాదు. దేవాపూర్ నుంచి వచ్చే సల్పలవాగు, పెద్దవాగు, పాత బెల్లంపల్లి నుంచి, శ్రావణపల్లి నుంచి వచ్చే మరో రెండు వాగులు నాలోనే కలిసేవి. గలగలా పారే నా చుట్టూ ఎంతో జీవవైవిధ్యం కనిపించేది. దాహం తీర్చుకునేందుకు పశుపక్ష్యాదులన్నీ నా పంచన చేరేవి. వాటి కిలకిలారావాలు, సందడితో మైమరచిపోయేదానిని. నాకు ఇరువైపులా మామిడి, జామతోటలుండేవి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నాలో చెలిమలు తోడుకొని తాగునీరు తీసుకెళ్లేవారు. మోటార్లు పెట్టి వరి పొలాలు పారించుకునేవారు. శ్రావణమాసం వచ్చిందంటే జనమంతా వనభోజనాలకు తరలివచ్చి రోజంతా సరదాగా గడిపివెళ్లేవారు. బొగ్గు బాయల మీద మైసమ్మను చేసినా, పోషమ్మను జేసినా నా ఒడ్డునే వండుకు తినేవారు. కానీ మానవ విధ్వంసం వల్ల ఇదిగో ఇప్పుడీ దుస్థితికి చేరాను. యథేచ్ఛగా వెలసిన బొగ్గుబావులతో నా దిశ ఎప్పటికప్పుడు మారుతూ వచ్చింది. కేకే 5, కేకే 1, కేకే 2, సోమగూడెం, బెల్లంపల్లి బాయిలతో నాలో జలం అంతకంతకూ ఇంకిపోయింది. ఆక్రమణల పుణ్యమా అని నాలో కలిసే వాగులు కనుమరుగయ్యాయి. నా ఈ దుస్థితికి మానవులే కారణమనడంలో ఎలాంటి సందేహం లేదు.

వర్షాలు వస్తే అంతో ఇంతో పారేదానిని. ఈ ఏడాది వరుణుడి జాడ లేక ఇదిగో ఎడారిలా దర్శనమిస్తున్నాను. దయచేసి నాదో విజ్ఞప్తి. నాలాంటి వాగులు బాగుంటేనే మీరంతా బాగుంటారు. లేదంటే అంతా వినాశనమే. అందుకే అభివృద్ధి పేరిట ప్రకృతి వనరుల విధ్వంసం, ఆక్రమణలు ఆపండి. జల వనరులను కాపాడండి."